# 10వ తరగతి

# సంగ్రహణాత్మక మదింపు - 2020-21

# కాంపోజిట్ - తెలుగు

## ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్రశ్నల రకం | మార్కులు | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|---|
| I. | భాషాంశాలు | 1. ఏకపద జవాబులు | 8 (అ-ఋ) | ❖ అర్థము, వ్యుత్పత్త్యర్థము, పర్యాయపదాలు, నానార్థాలు, ప్రకృతి-వికృతులు, సంధి, సమాసము, ఏ రకమైన సంశ్లిష్టమైన వాక్యము గుర్తించుట. |
| | | 2. బహుళైచ్ఛిక ప్రశ్నలు | 2 (అ - ఆ) | ❖ అలంకారము (ఉదాహరణమునకు అలంకారమును గుర్తించుట), గణమును గుర్తించుట. |
| | | 3. వాక్యరూప ప్రశ్నలు | 2 (అ - ఆ) | ❖ సొంత వాక్యములు వ్రాయుట. |
| II. | అవగాహన - ప్రతిస్పందన | 4. పద్యపూరణ - భావం (లేదా) ప్రతిపదార్థం | 5 | ❖ * నక్షత్రం గుర్తుగల పద్యాలను అడగాలి. |
| | | 5. అపరిచిత పద్యం | 5 | ❖ సుమతీ, వేమన, కుమార, తెలుగు మొదలైన శతక పద్యాల నుండి చిన్న పద్యం ఇవ్వాలి. |
| | | 6. అపరిచిత గద్యం | 5 | ❖ సరళ వ్యవహారిక భాషలో ఇవ్వాలి. |
| | | 7. రామాయణం నుండి 5 వాక్యాలు ఇచ్చి కాండల పేర్లు గుర్తించి రాయడం. | 5 | ❖ ఉపవాచకం నుండి 6 కాండల నుండి 5 వాక్యాలు ఇవ్వాలి. |
| III. | వ్యక్తీకరణ (సృజనాత్మకత) | ❖ లఘు ప్రశ్నలు | 9×2=18 | **లఘు ప్రశ్నలు**<br>8. పద్య భాగం నుండి కవి పరిచయం<br>9. పద్యభాగ ప్రక్రియ<br>10. గద్య భాగం నుండి కవి పరిచయం<br>11. గద్యభాగ ప్రక్రియ<br>12, 13 గద్య భాగం నుండి లఘు ప్రశ్నలు 2.<br>14-16 ఉపవాచకం నుండి పాత్ర స్వభావాలు 3. |
| | | ❖ వ్యాసరూప ప్రశ్నలు | 4×5=20 | **(17-20)** పద్యం, గద్యం, రామాయణం (ఉపవాచకం), సృజనాత్మక అంశాల నుండి రెండేసి ప్రశ్నలను అడగాలి. వాటిలో **ఒక** దానికి జవాబు రాయాలి. |

# 10వ తరగతి

## సంగ్రహణాత్మక మదింపు

## కాంపోజిట్ - తెలుగు

(గరిష్ఠ మార్కులు : 70) (సమయం : 3.15 ని॥లు

### I. భాషాంశాలు (12 మార్కులు)

**1) అతి లఘు ప్రశ్నలు (ఒక్క పదంలో జవాబులు) (అ - ౠ వరకు)** **8 × 1 = 8**

అ) పదము–అర్థము

ఆ) వ్యుత్పత్త్యర్థాలు

ఇ) పర్యాయపదాలు

ఈ) నానార్థాలు

ఉ) ప్రకృతి - వికృతులు

ఊ) సంధి పదం - (విడదీయుట, కలుపుట, సంధి పేరు)

ఋ) సమాస పదం - (విగ్రహవాక్యం, సమాసం పేరు, సమాస పదం)

ౠ) ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం (శత్రర్థక, క్త్వార్థ, చేదర్థక వాక్యాల నుండి ఒకదానిని అడగాలి)

**2) బహుళైచ్ఛిక ప్రశ్నలు (అ - ఆ)** **2 × 1 = 2**

అ) ఉదాహరణ - అలంకారాన్ని గుర్తించండి.

ఆ) పదము - గణమును గుర్తించుట.

**3) ఒక వాక్యంలో జవాబులు రాయడం. (అ - ఆ)** **2 × 1 = 2**

**సొంత వాక్యాలు**

సూచన - **అ** మరియు **ఆ** ప్రశ్నలు సొంత వాక్య ప్రయోగాలకు సంబంధించినవి.

ఇచ్చిన పదాన్ని ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు రాయాలి.

### II. అవగాహన - ప్రతిస్పందన (20 మార్కులు)

**4) ప్రతిపదార్థములు / పద్య పూరణ - భావం** **1 × 5 = 5**

❖ పద్యభాగ పాఠ్యాంశాల నుండి '*' గుర్తు గల పద్యములలో రెండు పద్యాలు ఇవ్వాలి. వాటి నుండి ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయాలి. (లేదా)

❖ పద్యభాగ పాఠ్యాంశాల నుండి '*' గుర్తు గల పద్యములలో రెండు పద్యాలు ఇవ్వాలి. వాటికి మొదలు, చివర ఇవ్వాలి. వాటిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయాలి.

**5) అపరిచిత పద్యం - ప్రశ్నలు - జవాబులు** **5 × 1 = 5**

❖ సుమతీ, వేమన, కుమార, తెలుగుబాల మొదలైన శతక పద్యాల నుండి ఒక చిన్న పద్యాన్ని ఇవ్వాలి. ఆ పద్యం ఆధారంగా 5 ప్రశ్నలు ఇవ్వాలి. వాటికి జవాబులను వాక్యంలో రాయాలి.

**6) అపరిచిత గద్యం - ప్రశ్నలు - జవాబులు** **5 × 1 = 5**

❖ ఒక అపరిచిత గద్యాంశాన్ని సరళ వ్యవహారిక భాషలో ఇవ్వాలి. వాని నుండి 5 ప్రశ్నలు ఇవ్వాలి. వాటికి జవాబులు వాక్యంలో ఇవ్వాలి.

**7) ఉపవాచకం - వాక్యములకు కాండల పేర్లు గుర్తించడం** **5 × 1 = 5**

❖ ఉపవాచకంలోని ఆరు కాండల నుండి 5 వాక్యాలను ఇవ్వాలి. వాటిని చదివి ఆ వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి, ఆయా కాండల పేర్లు రాయాలి.

## III. వ్యక్తీకరణ - సృజనాత్మకత (38 మార్కులు)

❖ **లఘు సమాధాన ప్రశ్నలు. (8 నుండి 16 వరకు ప్రశ్నలు)** **9 × 2 = 18**

**సూచన : లఘు సమాధాన ప్రశ్నలకు 4 వాక్యములకు మించకుండా సమాధానములు వ్రాయాలి.**

ప్రశ్న సంఖ్య

**8వ ప్రశ్న** : పద్యభాగ పాఠ్యాంశాల నుండి ఒక కవిపరిచయం అడగాలి.

**9వ ప్రశ్న** : పద్యభాగ పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రక్రియలలో ఒకదాని గురించి అడగాలి.

**10వ ప్రశ్న**: గద్యభాగ పాఠ్యాంశాల నుండి ఒక కవి పరిచయం అడగాలి.

**11వ ప్రశ్న**: గద్యభాగ పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రక్రియలలో ఒకదాని గురించి అడగాలి.

**12/13వ ప్రశ్నలు** : గద్యభాగ పాఠ్యాంశాలలో వ్యక్తీకరణ సామర్థ్యం నుండి **'రెండు'** లఘు సమాధాన ప్రశ్నలను అడగాలి.

**14 - 16 ప్రశ్నలు** : ఉపవాచకం నుండి ఈ క్రింది **'మూడు'** లఘు ప్రశ్నలు అడగాలి. అవి :
1) పాత్ర స్వభావం 2) సన్నివేశం ద్వారా గ్రహించిన విషయాలు 3) విషయాత్మక ప్రశ్న

❖ **వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. (17 నుండి 20 వరకు ప్రశ్నలు)** **4 × 5 = 20**

**సూచన : వ్యాసరూప ప్రశ్నలు 10 వాక్యములు మించకుండా జవాబును వ్రాయాలి.**

**17వ ప్రశ్న**: పద్యభాగ పాఠ్యాంశాల నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు అడగాలి. వాటిలో **ఒక** దానికి సమాధానం రాయాలి.

**18వ ప్రశ్న**: గద్యభాగ పాఠ్యాంశాల నుండి రెండు ప్రశ్నలు ఇవ్వాలి. వాటిలో **ఒక** దానికి వ్యాసరూప సమాధానం రాయాలి.

**19వ ప్రశ్న**: ఉపవాచకం నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు ఇవ్వాలి. వాటిలో **ఒక** దానికి జవాబు రాయాలి.

**20వ ప్రశ్న**: పద్య, గద్య పాఠ్యాంశముల నుండి **ఒక** సృజనాత్మక ప్రశ్నను అడగాలి.

**సూచన** : సామాజిక అంశాలను దృష్టిలో ఉంచుకుని **ఒక** సృజనాత్మక ప్రశ్నను అడగాలి.
ఉదా : 1) లేఖ, 2) ఇంటర్వ్యూ 3) నినాదాలు

❀ ❀ ❀

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | అవగాహన – ప్రతిస్పందన | 20 | 28% |
| 2. | వ్యక్తీకరణ – సృజనాత్మకత | 38 | 54% |
| 3. | భాషాంశాలు | 12 | 17% |
| | **మొత్తం** | **70** | **100%** |

## విషయరూప భారత్వ పట్టిక

| క్ర.సం. | ప్రశ్నల రకము | ప్రశ్నల సంఖ్య | కేటాయించిన మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప | 5 | 25 | 36% |
| 2. | లఘు సమాధాన | 9 | 18 | 25% |
| 3. | అతి లఘు | 15 | 15 | 21% |
| 4. | లక్ష్యాత్మక | 12 | 12 | 17% |
| | **మొత్తం** | **41** | **70** | **100%** |

## విషయ భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | పద్యం | 19 | 27% |
| 2. | గద్యం | 23 | 32% |
| 3. | ఉపవాచకం | 16 | 22% |
| 4. | భాషాంశాలు | 12 | 17% |
| | **మొత్తం** | **70** | **100%** |

❁ ❁ ❁

## 10వ తరగతి - కాంపోజిట్ తెలుగు - బ్లూప్రింట్

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత | | | భాషాంశాలు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య |
| 1. | పద్యం | 1(5) | – | 5(1) | – | 1(5) | 2(2) | – | – | – | – | 2(5) | 2(2) | 5(1) | – |
| 2. | గద్యం | – | – | 5(1) | – | 2(10) | 4(2) | – | – | – | – | 2(10) | 4(2) | 5(1) | – |
| 3. | ఉపవాచకం | – | – | 5(1) | – | 1(5) | 3(2) | – | – | – | – | 1(5) | 3(2) | 5(1) | – |
| 4. | భాషాంశాలు | – | – | – | – | – | – | – | – | – | 12(1) | – | – | – | 12(1) |
| | **మొత్తం** | **5** | – | **15** | – | **20** | **18** | – | – | – | **12** | **25** | **18** | **15** | **12** |
| | | **20** | | | | **38** | | | **12** | | | **70** | | | |

## ప్రశ్నల కఠిన స్థాయి విశ్లేషణ భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | సులభం | 20 | 36% |
| 2. | సాధారణం | 35 | 42% |
| 3. | కఠినం | 15 | 22% |
| | **మొత్తం** | **70** | **100%** |

❀ ❀ ❀

**AP SSC EXAMINATION : 2020 - 21** **03T**

# MODEL PAPER

## TELUGU ; PAPER - I

**(FIRST LANGUAGE)**
**(COMPOSITE COURSE)**

**Time : 3 : 15 Hours ]** **[Max. Marks : 70**

విద్యార్థులకు సూచనలు :

*1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.*
*2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3.00 గం॥ల సమయం కేటాయించబడినది.*
*3. భాషాంశాలకు సంబంధించిన అతి లఘు సమాధాన ప్రశ్నలకు జవాబులను ప్రధాన సమాధాన పత్రంలోనే వ్రాయాలి. అంతేకాని ప్రశ్నపత్రంలోనే వ్రాసి, ప్రధాన సమాధాన ప్రశ్నపత్రంతో (Main answer sheet) జతచేసి ఇవ్వకూడదు.*
*4. భాషాంశాలకు సంబంధించిన జవాబులను ఒకేచోట, వరుసక్రమంలో వ్రాయాలి.*
*5. సమాధానాలు స్పష్టంగాను, సరళ వ్యావహారిక భాషలోనూ ఉండేటట్లుగా వ్రాయాలి.*

**I. భాషాంశాలు : (పదజాలం, వ్యాకరణం)** **(12 మార్కులు)**

**1. ఈ క్రింది అతి లఘు సమాధాన ప్రశ్నలకు గీతగీసిన పదాలకు అడిగిన విధముగా ఒక పదంలో జవాబు వ్రాయండి.** **8 X 1 = 8**

అ) కుటుంబంలోని మర్మమును తెలుపరాదు – గీత గీసిన పదానికి అర్థం వ్రాయండి.
ఆ) గృహమును ధరించి యుండునది – అనే వ్యుత్పత్త్యర్థం గల పదం వ్రాయండి.
ఇ) కౌముది అంతట విస్తరించింది. – గీత గీసిన పదానికి రెండు పర్యాయపదాలను వ్రాయండి.
ఈ) రాజు కువలయానందకరుడు – గీత గీసిన పదానికి రెండు నానార్థాలు వ్రాయండి.
ఉ) పెద్దల పట్ల గౌరవం చూపాలి – గీత గీసిన పదానికి వికృతి పదం వ్రాయండి.
ఊ) విద్యార్థులు విహారయాత్రకు వెళ్ళారు. పచ్చని చెట్లను చూచి తన్మయత్వం పొందారు. సూర్యోదయంలో సముద్రము యొక్క తీరాన విహరించారు. అందాలను ప్రత్యక్షంగా చూచారు. కొందరు నిట్టూర్పు విడిచారు. ................
ఈ వాక్యాలలోని లు,ల,న,ల సంధి రూపాన్ని గుర్తించి, వ్రాయండి.
ఋ) ప్రతిరోజు పుస్తకం చదవాలి – గీత గీసిన పదానికి సమాసం పేరును వ్రాయండి.
ౠ) బాగా చదివితే మార్కులు వస్తాయి. – ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యము ?

**2. ఈ క్రింది వానికి సరియైన జవాబును గుర్తించి సరియైన సమాధానమును సూచించే పదాన్ని వ్రాయండి.** **2 X 1 = 2**

**అ) మా పొలంలో బంగారం పండింది – ఇందులోని అలంకారం గుర్తించి వ్రాయండి.**
A) అతిశయోక్తి అలంకారం B) రూపకాలంకారం C) ఉపమాలంకారం

**ఆ) దోసిళ్ళన్ – ఇది ఏ గణము ?**
A) 'స' గణం B) 'న' గణం C) 'మ' గణం

**3. క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతములైన వాక్యాలు రాయండి.** **2 X 1 = 2**

అ) పునీతం ఆ) ఆశీర్వాదం

**II. అవగాహన - ప్రతిస్పందన** **(20 మార్కులు)**

**4. క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి.** **1 X 5 = 5**

*శివరాజంతట మేల్మొసుంగుఁ దెరలో – స్నిగ్ధాంబుదచ్ఛాయలో*
*నవసౌదామినిఁ బోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ*
*రవముల్ వాఱఁగఁ జూచి పల్కె “వనితారత్నంబు లీ భవ్యహైం*
*దవభూజంగమ పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ !”*

**(లేదా)**

*తన దేశంబు స్వభాష నైజమతమున్ అస్మత్సదాచారముల్*
*తన దేహాత్మల నెత్తెఱంగున సదా తానట్లు ప్రేమించి, త*
*ద్ఘనతా వాప్తికి సాధనంబులగు సత్కార్యమ్ములన్ జేయఁగా*
*ననువౌ బుద్ధి యొసంగుమీ ప్రజకు దేవా! భక్త చింతామణీ!*

**5. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5 X 1 = 5**

అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ ! వినురవేమ !

ప్రశ్నలు :

అ) అల్పుడు మాట్లాడే తీరు ఎలాంటిది ?
ఆ) సజ్జనుడు ఏ విధంగా మాట్లాడతాడు ?
ఇ) కంచుమ్రోగునట్లు మ్రోగనిది ఏది ?
ఈ) సజ్జనుడిని కనకంతో కవి ఎందుకు పోల్చాడు ?
ఉ) ఈ పద్యంలోని మకుటం ఏది ?

**6. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **5 X 1 = 5**

తెలుగు సాహిత్యానికి వేయి సంవత్సరాలు ఘన చరిత్ర ఉంది. ‘దేశ భాష లందు తెలుగులెస్స’ అని శ్రీకృష్ణదేవరాయలు ఘనంగా చాటి చెప్పాడు. నన్నయ మొదలు ఈనాటి వరకు ఎందరో మహాకవులు తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. కవిత్రయం మహాభారతాన్ని అనువదించారు. కృష్ణదేవరాయలు తెలుగు భాషకు పట్టం గట్టాడు. కవి సార్వభౌముడిగా గుర్తింపు పొందిన శ్రీనాథుడు సీసపద్యరచనలో ప్రతిభను చూపాడు. తెనాలి రామకృష్ణుని పదగుంఫనం అద్భుతంగా ఉంది.

ఆధునిక సాహిత్యంలో శ్రీశ్రీ, జాషువా, విశ్వనాథ వంటి వారు విశేష కృషి చేశారు. కార్మిక, కర్షక జీవుల బాధలను శ్రీశ్రీ తన రచనల్లో ఆవిష్కరించాడు. కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఎన్నో ప్రక్రియలకు శ్రీకారం చుట్టాడు. గిడుగు రామమూర్తి పంతులుగారు వ్యవహారిక భాషోద్యమానికి నాంది పలికాడు. తెలుగు భాషా పరిరక్షణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

ప్రశ్నలు :

అ) మహాభారతాన్ని అనువదించింది ఎవరు ?
ఆ) తెలుగు భాషకు పట్టం గట్టిన మహనీయుడు ఎవరు ?
ఇ) శ్రీశ్రీ తన కవిత్వంలో ఏ అంశాలను ఆవిష్కరించాడు ?
ఈ) తెలుగు సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలకు శ్రీకారం చుట్టింది ఎవరు ?
ఉ) ఈ గద్యాంశం ఆధారంగా ఒక ప్రశ్నను రూపొందించండి.

**7. ఈ క్రింది వాక్యాలను చదవండి. కథానుగుణంగా ఆ వాక్యాలు ఏ కాండకు సంబంధించినవో గుర్తించి, ఆ కాండల పేర్లను రాయండి.** **5 X 1 = 5**

అ) విభీషణుడు శ్రీరాముడిని శరణాగతి పొందాడు.

ఆ) భరతుడు శ్రీరాముడి పాదుకులకు పట్టాభిషేకం చేశాడు.

ఇ) హనుమంతుడు అశోకవనంలో సీతను దర్శించాడు.

ఈ) శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులయ్యారు.

ఉ) రామలక్ష్మణులు విశ్వామిత్రుని యాగాన్ని రక్షించారు.

## III. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(38 మార్కులు)**

**అ) ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యములు మించకుండా లఘు సమాధానాలు రాయండి.** **9 X 2 = 18**

8. వెన్నెల అందచందాలను చక్కగా ఆవిష్కరించిన 'వెన్నెల' పాఠ్యభాగ రచయితను గురించి రాయండి.
9. 'శతకం' అనే ప్రక్రియను గూర్చి వివరించండి.
10. 'జానపదుని జాబు' అనే పాఠ్యభాగ రచయితను గూర్చి వ్రాయండి.
11. పీఠిక అనే ప్రక్రియను వివరించండి.
12. ఆచార్య నాగార్జునుని గురించి రాయండి.
13. 'గోరంత దీపాలు' అనే పాఠ్యభాగం ద్వారా మీరు గ్రహించిన ఐదు విషయాలను పేర్కొనండి.
14. మంధర పాత్ర స్వభావాన్ని వివరించండి.
15. 'సీతను రాముడికి అప్పగించడమే అన్ని విధాలా మంచిది' అని హితవు పలికిన విభీషణుని మాటలను బట్టి మీరేమి గ్రహించారు ?
16. అంగద రాయబారాన్ని వివరించండి.

**ఆ) ఈ క్రింది ప్రశ్నలకు 10 వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానాలు రాయండి.**

**4 X 5 = 20**

17. మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు గదా ! దీనిని నీవు ఎలా సమర్థిస్తావు ?

**(లేదా)**

సజ్జనుల యొక్క లక్షణాలను వివరించండి.

18. చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను విశదీకరించండి.

**(లేదా)**

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిల్లు". దీన్ని సమర్థిస్తూ రాయండి.

19. రామాయణం వ్రాయడానికి వాల్మీకి కలిగిన ప్రేరణను వివరించండి.

**(లేదా)**

వాలి, సుగ్రీవుల విరోధానికి గల కారణాలను పేర్కొనండి.

20. మీ పాఠశాల వార్షికోత్సవానికి వచ్చిన స్త్రీ వాద రచయిత్రులను ఇంటర్వ్యూ చేయడానికి అనుగుణమైన ప్రశ్నావళిని రూపొందించండి.

**(లేదా)**

స్త్రీల గొప్పతనాన్ని తెలియజేస్తూ కొన్ని నినాదాలు, సూక్తులు వ్రాయండి.

⁂ ⁂ ⁂